## జర్నలిస్టులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయూత



4


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

శనివారం 07 సెప్టెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

- బాధితులకు అండగా ఉంటామని హామీ
- నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతురావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిగతా 2లో..





## ఖమ్మం జిల్లాపై కనికరం చూపండి...



- ప్రకృతి విలయంసృష్టించింది...
- సర్వం కోల్పోయిన వారిని ఆదుకోండి...
- కేంద్ర మంత్రులకు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు లేఖ
- కేంద్రం నుండి భారీ ఆర్థిక ప్యాకేజీ మంజూరు

3

## "స్టార్ హెల్త్" చేయూత!

- వంద మంది వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

2



## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాంరెడ్డి

- అందరికీ అండగా ఉంటామని అభయం

2




శ్రీ వినాయక చవితి పండుగ

**శ్రీ శివ గాయత్రి జ్యోతిషాలయం** (ఖమ్మం)

దాములూరి కృష్ణ శర్మ 9000065211



ఈరోజు 06.09.2024 శుక్రవారము భాద్రపద శుద్ధ చవితి ప్రారంభం అయినది .కావున చంద్రోదయ సమయములో చవితి తిథి ఉన్నందున ఈరోజు ఎవరూ చంద్రుడిని చూడకూడదు.

ఒకవేళ పొరపాటున చంద్రుని దర్శనం మీకు కలిగితే రేపు 07.09.2024 శనివారము వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని పూజించి

శ్రీ వినాయక వ్రత కథలో శమంతకోపాఖ్యానము చదివి లేదా విని అక్షతలు శిరస్సున జల్లుకొని స్వామికి నమస్కరించడము వలన చవితి రోజు చంద్రుడిని దర్శించుకున్న దోషము నివారణ అవుతుంది .

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

(మొదటిపేజీ తరువాయి..)

భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాభి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వి హనుమంతు రావ్ మాట్లాడుతూ.... అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయనని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంతా వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మం కు బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్ష లు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను చేశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయులయ్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిస్తులను తెలుసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ముగ్గరు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని 600 కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి హ్యాహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజక వర్గంలో పెద్దతండ, నాయుడు పేట, సారథి నగర్, బొక్కల గడ్డ, మోతే నగర్, ప్రకాష్ నగర్, ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు భాదితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బాని,జిల్లా ఐఎన్ టీయూసీ, సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు కొత్త సీతారాములు,సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా ఐఎన్ టీయూసీ నాయకులు గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మతిన్,మహమూద్, ముక్రమ్, వాసీం, నూకారపు వేంకటేశ్వర్లు, పాషా, ఖైజర్, జ్యోష్ణ, శ్రీశైలం, వీరయ్య గౌడ్, రజి, బడేమియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రెండో రోజు యస్‌బిఐటి విద్యార్థుల అన్నదానం



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి: యస్ బి ఐ టి మరియు ఆర్ జె సీ కళాశాలలు సంయుక్తంగా శుక్రవారం వరద భాదితులకు కాల్వ ఒడ్డు ప్రాంతంలోని పద్మావతి నగర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఖమ్మం లో అనేక ప్రాంతాలు వరదల్లో పూర్తిగా మునిగి పోవటం శోచనీయమన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వరద బాధితులకు తమ వంతు సహకారాన్ని అందించాలని యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులు ముందుకు వచ్చారని తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక నాయకులు తో ట రామారావు సహకారంతో గుండాల కృష్ణ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మందికి భోజనం సమకూర్చినట్లు గుండాల కృష్ణ తెలిపారు. రానున్న రోజులలో కూడా పలు ప్రాంతాలలో మరిన్ని సహాయం కార్యక్రమాల్ని చే పెడతామని క్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ రాజ్ కుమార్, లింగయ్య అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, జి. ప్రవీణ్ కుమార్, డా? యస్. శ్రీనివాసరావు, అమిత్ బిందాస్, టి.పి.ఒ. కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, పాషా , విద్యార్థులువ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాంరెడ్డి



- అందరికీ అండగా ఉంటామని అభయం



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి: ఇటీవల ఆకేరు వాగు ఉప్పొంగి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండా ప్రజలు తీవ్రంగా నష్టపోగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి శు క్రవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, ఉల్లిగడ్డలు, పప్పు, ఉప్పు, కారం, వంట నూనె, టీ పొడి, పేస్టు, బ్రష్, జెట్ కాయిల్స్, దుప్పట్లతో కూడిన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అనుకోని వరద విపత్తుతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని.. వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా తాను కూడా.. సహాయ, సహకారాలు అందిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు బానోతు పాపా నాయక్, యువజన నేత బానోతు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## "స్టార్ హెల్త్" చేయూత!

- వంద మంది వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

వనం నాగయ్య, కెరటం న్యూస్: ఖమ్మం నగరం నడి బొడ్డున మున్నేరు ప్రకోపానికి చెల్లాచెదురైన బాధిత కుటుంబాలకు "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ కంపెనీ బాసటగా నిలిచింది. ఊహించని రీతిలో విరుచుకుపడిన భయానక వరదలకు సర్వం కోల్పోయిన వంద కుటుంబాలకు "స్టార్ హెల్త్" నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది. ఖమ్మం శివారులో ఉన్న మున్నేరు బాధిత ప్రాంతమైన అగ్రహారం కాలనీలో వంద కుటుంబాలకు శుక్రవారం "స్టార్ హెల్త్" సిబ్బంది నిత్యావసరాలను అందజేశారు. మున్నేరు ప్రతాపానికి కట్టు బట్టలతో బయటికి వచ్చిన వంద కుటుంబాలను ఆదుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని సంస్థ సిబ్బంది ఈ సందర్భంగా ఆనందం వెలిబుచ్చారు.



"స్టార్ హెల్త్" రీజినల్ హెడ్ కేటీబీ శ్రీనివాస్, జోనల్ మేనేజర్ సురేష్, ఏరియా మేనేజర్ సాంబశివరావు, మార్కెటింగ్ మేనేజర్లు శ్రీరామనేని రామారావు, పి. సంజయ్ కుమార్, ఆర్ శేఖర్, బి లింగరాజు, పి మల్లిఖార్జున్, ఎన్ రాజీవ్, ఉపేంద్ర, మణికంఠ, జి రాంపండు, కె రమేష్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఏజెంట్ల సహాయ సహకారాలతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఖమ్మం జిల్లాపై కనికరం చూపండి...

- ప్రకృతి విలయంసృష్టించింది...
- సర్వం కోల్పోయిన వారిని అదుకోండి...
- కేంద్ర మంత్రులకు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు లేఖ
- కేంద్రం నుండి భారీ ఆర్థిక ప్యాకేజీ మంజూరు






**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లాలో ప్రకృతి జల ప్రళయం సృష్టించింది... కుండపోత వానతో పాటు గత వందేళ్ళ లో ఏనాడూ చూడని వరదలు చుట్టుముట్టాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు వరదలకు చనిపోయారు కూడా. ఈ పరిస్థితుల్లో జిల్లా ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు ఇప్పించాలీ, ఆకస్మిక వరద వలన నష్టపోయిన ఖమ్మం జిల్లా వరద ముంపు బాధితులు రైతులను ఆదుకోవాలని కేంద్ర రైతు సంక్షేమ గ్రామీణ శాఖ అభివృద్ధి మంత్రి శివరాజ్ చౌహాన్ కు ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాలేరు నియోజక పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రులకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు నిబద్దంలో దెబ్బతిన్న పంటలు, ఆస్తి నష్టం అంచనా వేయడానికి జిల్లా కేంద్ర అందరికీ వినతి పత్రం అందజేశారు. ఖమ్మం మున్నేరు వరద బాధితులకు తమ వంతు సహాయంగా జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి ముంపు బాధ్యులకు ఆహారం, దుప్పట్లు అందజేశామని తెలిపారు. రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా కొట్టుకుని పోయి తీవ్రంగా నష్టపోయారని అనేక మంది ఇల్లు వరదలు కొట్టుకుపోయాయని తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్నా రవి, రుద్రాప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

**తాండ్ర వినోద్ రావు రాసిన లేఖ సారాంశం ఇలా...**

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి పోటీ చేసిన అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అను నేను. ఖమ్మంలోని వరద బాధిత ప్రాంతాలను సందర్శించినందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ విపత్తు వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు మరియు నివాసితులకు మీ ఉనికి ఆశాకిరణాన్ని అందించింది. సార్, వినాశకరమైన వరదలు వచ్చినప్పటి నుండి, నేను, శ్రీ గల్లా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు మరియు మా పార్టీ నాయకులు మరియు అంకితమైన కార్యకర్తలతో కలిసి, బాధిత వర్గాలను ఆదుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. మేము అవసరమైన వారికి ఆహారం, నీరు, దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసాము. విధ్వంసం యొక్క స్థాయి ఖమ్మం ప్రజలకు భిన్నంగా ఉంది. గత 200 సంవత్సరాలలో అనుభవించింది. మొత్తం కాలనీలు మునిగిపోయాయి మరియు నష్టం యొక్క పరిమాణం ఉంది. వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడమే కాకుండా గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులతో సహా వారి వస్తువులను ధ్వంసం చేయడం ద్వారా నివాసితులకు అపారమైన కష్టాలను కలిగించింది.

అయితే ఖమ్మం రైతులు మాత్రం ఎక్కువగా నష్టపోతున్నారు. వారి సాగుచేసిన పంటలు పూర్తిగా కొట్టుకుపోయి ఆర్థికంగా తీవ్ర నష్టాలకు దారితీశాయి. వరదనీరు వందల హెక్టార్ల సారవంతమైన వ్యవసాయ భూమిలో మందపాటి ఇసుక మేటలు వేసింది. భవిష్యత్తులో సాగు కోసం భూమిని ఉపయోగించలేనిదిగా మార్చింది. చాలా మంది రైతులు తమ ఏకైక జీవనాధారం ధ్వంసమైనందున ఇప్పుడు భవిష్యత్తు అంధకారం అయింది. రైతు సమాజంపై భావోద్వేగ మరియు ఆర్థిక నష్టాలు తీవ్రంగా ఉన్నాయి. ఇప్పటికే చాలా మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, పంటలు పండక నష్టపోవడం వారిలో నిరాశను మరింత పెంచింది. వారు ఇప్పుడు తమ పొలాల నుండి ఇసుక మరియు చెత్తను క్లియర్ చేయడం చాలా కష్టమైన పనిని ఎదుర్కొంటున్నారు, దీనికి గణనీయమైన కృషి, సమయం మరియు ఆర్థిక వనరులు అవసరం. అదనంగా, సిల్ట్ మరియు ఇసుక నేల నాణ్యతను గణనీయంగా దిగజార్చాయి, వారి భూముల భవిష్యత్తు ఉత్పాదకతకు ముప్పు వాటిల్లుతుంది. చాలా మంది రైతులకు, ఈ విపత్తు కేవలం తాత్కాలిక ఎదురుదెబ్బ మాత్రమే కాదు, వారి వ్యవసాయ పద్ధతులకు సంభావ్య ముగింపు, వారిని మరింత పేదరికం మరియు అప్పుల చక్రంలోకి నెట్టివేతాత్కాలిక బాధిత రైతులకు మరియు ఇతర వరద బాధితులకు గరిష్ట సహాయాన్ని అందించాలని నేను మీ గౌరవనీయమైన కార్యాలయాన్ని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను. తక్షణ ఆర్థిక సహాయం, విత్తనాలు మరియు ఎరువులు అందించడం మరియు పొలాలను వాటి సాగు యోగ్యమైన స్థితికి పునరుద్ధరించడానికి సాంకేతిక మద్దతు రైతుల బాధలను తగ్గించడంలో సహాయపడే కీలకమైన దశలు. అంతేకాకుండా, కట్టలను నిర్మించడం మరియు వరద నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి దీర్ఘకాలిక చర్యలను అమలు చేయడం భవిష్యత్తులో ఇటువంటి విపత్తుల నుండి మన రైతుల జీవనోపాధిని రక్షించడంలో సహాయపడుతుంది. రాష్ట్రానికి గరిష్ట సహాయంతో పాటు, యుద్ధ ప్రాతిపదికన ప్రజల జీవితాలను పునర్నిర్మించడానికి ఎన్జీఓల ద్వారా తమ సిఎస్ఆర్ నిధులను తమ సిఎస్ఆర్ నిధులను వినియోగిం చుకునేలా పిఎసులను ప్రోత్సహించాలని నేను మిమ్మల్ని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను. ఈ కీలక సమయంలో ప్రజలను రక్షించడానికి నిజమైన ఎన్ జీ ఓ లను గుర్తించడంలో మేము గొప్ప సహాయం చేస్తాము. సార్, ఖమ్మం ప్రజలు ధైర్యంగా ఉన్నారు, మీ మద్దతుతో వారు తమ జీవితాలను పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారు. మేము, ఒక సంఘంగా, సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి మరియు మా రైతులు మరియు నివాసితులకు తిరిగి ఆశను తీసుకురావడానికి సాధ్యమైన ప్రతి విధంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మీ పర్యటనకు మరియు ఖమ్మం ప్రజలకు మీ నిరంతర మద్దతుకు మరోసారి ధన్యవాదాలు. అంటూ బీజేపీ ఎంపీ అభ్యర్థి తన లేఖలో పేర్కొన్నారు. కాగా కేంద్రం భారీ అర్థిక ప్రకటించడంతో తన కృతజ్ఞతలు తెలిపారు.

## జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతికి నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. జిట్టా బాలకృష్ణా రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ప్రాముఖ్యమైన పాత్ర పోషించారని, బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఆయన పార్టీకి అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసినట్లుగా నామ గుర్తు చేశారు. గ్రామీణ యువతను తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉత్తేజపరచడంతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో, అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాలకృష్ణా రెడ్డి మరణం పట్ల వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని నామ తెలిపారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలోని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాతలు ముప్వా రామకృష్ణ, వందనపు శ్రీనివాసరావు, కోన నరసింహారావులు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని మన పూర్వీకుల సాంప్రదాయాలను, వ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. అందుకే పండుగలను కూడా శాస్త్రబద్ధంగా జరుపుకోవాలన్నారు. హంగులు ఆర్భాటా లకు వెళ్ళకుండా సంప్రదాయాలను ఆచరించాలన్నారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యర్ర లక్ష్మణరావు, బసవరాజు వాసుదేవరావు, కోమటిడి శ్రీనివాసరావు, చావా వేణు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కోమటి సుధాకర్ రావు, దాచేపల్లి రాము, రేగళ్ల సాంబశివరావు,చలువాది వరుణ్, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయూత

- వరద బాధిత జర్నలిస్టులకు నిత్యవసరంల పంపిణీ
- జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా
- :ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరోసారి చాటిచెబుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరదలకు ఖమ్మం లోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శు క్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్భాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె. రామనారాయణ, టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి. రాఘువ, (ఐజే యు) నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ , జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొ ప్పల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు.



**కెరటం న్యూస్ దుమ్ముగూడెం :** మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు, పోక్సో చట్టం పై మండలం పరిధి కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు మిషన్ కోఆర్డినేటర్ సంతోషి రూపలు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098 తో మనకు ఉన్న ఇబ్బందులను నేరుగా ఫోన్ చేసి సమస్య వివరించవచ్చు అని బాల్య వివాహాలకి పాల్పడవద్దు ప్రోత్సహించ వద్దని అలా చేస్తే చట్ట రీత్యా నేరం అట్టి వారిపై పోలీస్ కేసు నమోదు చేయించి కటకటాలకు పంపవచ్చు అని తెలిపారు .చిన్న పిల్లలు పనికి వెళ్లకూడదని, మత్తు పానీయాలు దూరం ఉండాలని అన్నారు.సైబర్ అత్యవసర పరిస్థితి పై టోల్ ఫ్రీ నెంబర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని . నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.1098 నెంబర్ పై చిన్నారులకు ఏ విధంగా పనిచేస్తుంది అనేది పేరు గోప్యంగా ఉంచుతారని అన్నారు . ఈ కార్యక్రమంలో , అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్ సూపర్వైజర్ లలిత, ఔట్రీచ్ వర్కర్ లత, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,నరేందర్,యంపీ నాయక్,మాలోత్ ప్రతాప్ సింగ్,కోటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ నియామకం పట్ల హర్షం

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా ఆ పార్టీ అధిష్టానం నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అసం వ్యక్తం చేసాయి. టీపీసీసీ చీఫ్ పదవిని మహేష్ కుమార్ గౌడ్ కి అందించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల మాజి అధ్యక్షులు లంక శ్రీనివాసరావు( అబ్బులు) అన్నారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ కు ఏఐసీసీ సముచిత స్థానం కల్పించిందన్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్ కాలంలో మరిన్ని విస్తృత సేవలు అందిస్తారని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా అమరగాని



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాగుల సిద్దిరాములు గౌడ్, రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరావు గౌడ్, తోడుపు నూరి దానయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీరమళ్ళ ఊర్మిళ గౌడ్ మరికంటి వెంకట్ గౌడ్, భైరి అనిల్ గౌడ్ లేతోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన అమరాగాని వెంకన్న గౌడ్ (పోలీస్ వెంకన్న) గత 40 సంవత్సరాలనుండి గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న వెంకన్న గౌడ్ సేవలను గుర్తించి వారి సేవలు గౌడ సామాజిక వర్గానికి అవసరమని భావించి టీజీఎస్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించి శాలువాలు పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. సన్మాన అనంతరం అమరాగాని వెంకన్న గౌడ్ గారు మాట్లాడుతూ నామీద నమ్మకంతో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. నావంతుగా గౌడ కుల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా గౌడ సంఘాలకు అతీతంగా పని చేసి గౌడ కులస్తులను ఐక్యం చేసి గౌడ కులస్తులకు కుల ధమాషా ప్రకారం ఆర్థిక రాజకీయ సామజిక అన్ని రంగాలలో వాట కోసం కృషి చేస్తాను అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు రాంబాబు వెంకన్నని అభినందించి బహుజన రాజ్యం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్లూరి విజయ్ కుమార్, దక్కలి సంఘం నాయకులు కర్నే రామారావు తదిరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు : మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం మాజీ ఎంపీ, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు నామ నాగేశ్వరరావు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల వర్షాలు, మున్నేరు వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు అ గణనాథుని దీవెనలతో అండగా నిలబడాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం చేయాలని పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి పని చేస్తేనే సమస్యలను అధిగమించగలమని నామ అన్నారు. పండుగ వేళలో వినాయక చవితిని పర్యావరణ స్నేహపూర్వకంగా జరుపుకోవాలనీ, మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించి పర్యావరణానికి హాని కలగకుండా పండుగను నిర్వహించాలని ఆయన కోరారు.ఖమ్మం వరద బాధితుల సహాయార్థం సిద్ధిపేట నుండి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నిత్యావసర సరుకులు పంపించడం మరియు రాజ్యసభ సభ్యులు బండి పార్ధ సారధి రెడ్డి కోటి విరాళం అందించినందుకు నామ అభినందనలు తెలుపుతూ, బి.ఆర్.ఎస్ శ్రేణులు అందరూ ఈ క్లిష్ట సమయంలో వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పలు స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులను ఆదుకోవడంలో ముందంజలో ఉన్నందుకు ఆయన అభినందనలు తెలిపారు.

## వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ కాలనీలో వరద నీరు చేరి ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితుల్లో వారి ఇబ్బందులను గమనించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి కాలనీ వాసులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పదోవ డివిజన్ కౌన్సిలర్ మల్లాది వాసు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధారా బాలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఉద్యోగాల కోసం ప్రత్యేక చట్టం చేయాలి: ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణ

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలకే ఉద్యోగాలు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సత్యనారాయణ డిమాండ్ చేశారు ఆ సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వాసం ఆదినారాయణ, పూనెం రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు. సంఘ నిధి క్యాంపెయిన్ నిర్వహించారు కే రేగుబల్లి 1(.లక్ష్మీ నగరం ) ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు మరియు బదిలీలు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగుల ఉద్యోగ,ఉపాధి కల్పనకు ప్రత్యేక చట్టం చేయటానికి తక్షణమే ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ తీర్మానం చేయాలని, అప్డేట్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందిని పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని అన్నారు ప్రస్తుతం సూపర్ న్యూమరి పోస్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో డిప్యూటేషన్ కల్పించాలని, ఆశ్రమ పాఠశాలల డైట్ బిల్స్ ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అపక శ్రీనివాసరావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు యస్.సావిత్రి,సోడి కృష్ణార్జున రావు,యం.శ్రీదేవి, గుండి లత,తెల్లం రామకృష్ణ, తెల్లం సరస్వతి,కొర్స రాజేష్,కుర్సం వినోద్ బాబు,ఉయిక దశమి బాబు,సోయం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గార్ల లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్...

- **మండలంలో భారీ వర్షాల వల్ల కొట్టుకుపోయిన ప్రాంతాలలో విస్తృత పర్యటన...**
- **పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే నష్ట పోయిన ప్రతి రైతుకి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా.**





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలం కేంద్రం లోని పి ఎ సి ఎస్ కార్యాలయం లో మండల డిప్యూటీ తహసిల్దార్ మరియు ఎంపిడిఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల సొసైటీ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో సహా రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఈరోజు 62 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా కొద్ది రోజులలో కొత్త రేషన్ కార్డులు, నూతన ఉద్యోగ నియామకాలు, ఇండ్లు లేని పేదలకు గృహ నిర్మాణాలను లాంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి అవినీతిమయం చేశారని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను సమర్ధంగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇంకా ఎన్నో భవిష్యత్తులో పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల నిజమైన బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్, మండల నాయకులు కోలా కుమార్ గౌడ్, పిల్లలమర్రి వీరస్వామి కత్తుల ప్రశాంత్, గులగట్టు లెలిన్ గంధసిరి వీరన్న, ఏసుమల్ల రాజశేఖర్ షేక్ యాకూబ్ పాషా మరియు పార్టీ మండల నాయకులు కార్యకర్తలు,పార్టీఅభిమానులు పాల్గొన్నారు.

అనంతరం గార్ల మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదకు కొట్టుకుపోయిన పంటలను ప్రాంతాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య స్థానిక ప్రజాప్రతినిధులతో మండల అధికారులతో కలిసి పరిశీలించారు గార్ల మండలం పరిధిలోని గార్ల, పెద్ద కిస్టాపురం దుబ్బగూడెం, ముల్కనూర్ ,మద్దివంచ పలు గ్రామాలల్లో వరద దాటికి కొట్టుకుపోయిన పత్తి, మిర్చి వరి ధాన్యం పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నష్టపోయిన రైతులను కూడా వాళ్లకు జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు అది విన్న తర్వాత ఆయన మాట్లాడుతూ రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా చింతల కోటేశ్వరరావు నియామకం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలంలోని గోపాలపురం గ్రామ పంచాయతీకి చెందిన చింతల కోటేశ్వరరావు శుక్రవారం గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి నియమించడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల చింతల కోటేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల లో చురుకు గా గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్ఎస్ యు ఐ లో కూడా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదుగుతున్న నా మీద నమ్మకం తో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా నియమించినటువంటి ఎంపీ బలరాం నాయక్, జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి మరియు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిఎసిఎస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని కలిసిన పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గా నియమకమైన బి మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టి పి సి సి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్ శు భాకాంక్షలు తెలియజేశారు,..